Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 132 పేజీలు 8 వెల : 5 గురువారం 13 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV 9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV 9

Contact : 94401 40418, 63038 17489



2లో..

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

రెండోరోజు విచారణకు హాజరైన సుబ్బారెడ్డి

ఆనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాలతోనే నిర్ణయాలు



# తమది పేదల ప్రభుత్వం

### పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

### దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు

### జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు

అన్నమయ్య: తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహా ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ్ర÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు.



# ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

**ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ**

న్యూఢిల్లీ: ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని,

వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# గంజాయిపై ఉక్కుపాదం మోపాం



అనకాపల్లి: గంజాయిపై ఉక్కుపాదం మోపామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగహన కల్పించాలని సూచించారు. గంజాయి మత్తులో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్గనిర్దేశర చేశారు. బుధవారం అనకాపల్లి జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. 'మన భవిష్యత్ – మన చేతుల్లోనే ఉంది'. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. యువత భవిష్యత్ చాలా ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎన్డీపీఎస్ యాక్ట్ కఠినంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు.



# కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.




2లో..

# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు

అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష

# ఎపికి మరో పెద్ద కంపెనీ రాక

**ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి**



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైనప్పటి నుంచి విదేశీ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. తాజాగా మరో పెద్ద ప్రాజెక్ట్ రాష్ట్రాని రానుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 2019లో కొత్త కంపెనీలను ఆపేసిన ఆ ప్రాజెక్ట్.. ఈసారి తుపాన్‌లా భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతోందని ఆయన అన్నారు. దీనిపై గురువారం ఉదయం 9 గంటలకు మరిన్ని వివరాలు వెల్లడిస్తామని లోకేశ్ తెలిపారు. ÷ుశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీలలో భారత పరిశ్రమల సమాఖ్య సదస్సు నిర్వహించనున్నట్టు మంత్రి లోకేశ్ చెప్పారు. పెట్టుబడులకు ఏపీ ఎంతో అనుకూలం అన్న మంత్రి.. ఈ సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించామన్నారు. ఇందుకోసం విదేశీ సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని స్పష్టం చేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రానికి రానున్నాయని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. అయితే.. రాబోయే పెట్టుబడులకు త్వరితగతిన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

### రాయలసీమ స్నాతకోత్సవంలో గవర్నర్ జస్టిస్ నజీర్



కర్నూలు: విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో కూడా మార్పు రావాలని ఏపీ గవర్న్ అబ్దుల్ నజీర్ సూచించారు. ముఖ్యంగా సాంకేతికంగా, విజ్ఞానపరంగా జరుగుతున్న అభివృద్ధివైపు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. స్నాతకోత్సవంలో అధికంగా బాలికలే బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని, బాలురు కూడా అత్యధిక సంఖ్యలో బంగారు పతకాలు సాధించి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతికవైపు దూసుకుపోతున్న తరుణంలో వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

న్యూఢిల్లీ: ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకీ ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.

# కాళేశ్వరం పునరుద్దరణపై కసరత్తు

హైదరాబాద్: కాళేశ్వరం పునరుద్దరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్‌ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్సల్టెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్సల్టెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.




## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

హైదరాబాద్: వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎ÷–లాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ౖ÷÷–ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు

పాట్నా: బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఎ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తేజస్వియాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6–7 అయినా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబడ్డారు. ఓటింగ్ ఇంకా జరుగుతుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేము తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు అని అన్నారు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి. ఈ సర్వేలను చూపిస్తున్న వారిలో ఎవరినైనా ఈ సర్వేలను ఏ నమూనా ప్రకారం చేశారని అడిగితే వారు చెప్పలేరు. ఎందుకంటే ఇలాంటి సర్వేలు చేసినా అవి ఇంకా బయటకు వెల్లడవ్వలేదు అని తేజస్వియాదవ్ విలేకరులతో అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మహాగట్బంధన్ ప్రజాభిప్రాయం సేకరించింది. మాకు సానుకూలంగా ఉంది. ఈ ఎన్నికల్లో 1995 ఫలితాల కంటే మెరుగ్గానే ఉండొచ్చు. బీహార్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఎన్‌డిఎకి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారు. మహాగట్బంధన్‌నే గెలుస్తుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి. నవంబర్ 18న సిఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని నేను గతంలోనే చెప్పాను అని తేజస్వి పునరుద్ఘాటించారు.

## తిరుమల శ్రీవారితో వైసిపి చెలగాటం

అమరావతి: వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంట్యూ÷ర్ అయ్యారు. కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

తిరుపతి: తిరుమల లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ కొనసాగుతోంది. వైకాపా హయాంలో తితిదే ఈవోగా పనిచేసిన ఏవీ ధర్మారెడ్డి వరుసగా రెండో రోజూ విచారణకు హాజరయ్యారు. మంగళవారం జరిగిన విచారణలో పలు ఆసక్తికర విషయాలను ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు రెండో రోజూ ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు తిరుమల పరకామణి చోరీ ఘటనపై సిట్ విచారణ కొనసాగుతోంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో అధికారులు విచారిస్తున్నారు. రెండోసారి విచారణకు సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తిరుమల వన్‌టౌన్ పీఎస్‌లో ఆయన పనిచేశారు. విచారణకు పలువురు తితిదే అధికారులు కూడా హాజరయ్యారు. ఇకపోతే టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.

కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకరించారు.

## దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

**జల్సాలకు అలవాటు పడి దొంగగా అవతారం**

సూర్యాపేట: ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళు తుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా÷–గ్ౖ÷ట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

## 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

న్యూఢిల్లీ:ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది.

## సెంటు స్థలం పేరుతో దోపిడీ

అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్, ఆయన అనుచరులు భారీ దోపిడీకి తెర లేపారని ఆరోపించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో జగన్ సేదతీరేవారని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా పేరుతో జగన్ అండ్ కో రూ.7,500 కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను కూడా పంచకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి జగన్ అండ్ కో నెట్టారని మండిపడ్డారు. బుధవారం సచివాలయంలో అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈరోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు అని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరికీ సొంతిళ్లు ఉండాలనేది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయమని.. దీనిని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో 16 నెలల్లోనే మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేశామని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019లోపు పట్టణాల్లో సెంటున్నర, గ్రామాల్లో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిచారని పేర్కొన్నారు. కానీ జగన్ మాత్రం దాన్ని సెంటుకు కుదించి పేదల ద్రోహిగా మారారని విమర్శించారు. 2014 నుంచి 2019లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందించిందని స్పష్టం చేశారు. ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తామని జగన్ చెప్పారని.. కానీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి అనగాని సత్యప్రసాద్. పేదలకు ఇళ్లు ఇవ్వకుండా జగన్ హయాంలో రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని పేదలకి కూడా తమ ప్రభుత్వం సాయం చేస్తోందని భరోసా కల్పించారు. పేద, మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తామని ప్రకటించారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి అందిస్తున్నట్లు వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ఏపీ ప్రభుత్వం సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం తమ లక్ష్యమని చెప్పారు.

పేదలందరికీ ఇళ్లని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలమే ఇచ్చి ఆయన మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేదతీరారని దుయ్యబట్టారు

## బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

నల్లగొండ: తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసిన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు.

నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

మంచిర్యాల: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

మంచిర్యాల జిల్లా భీమరం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్లు, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75? మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేద్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ.80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్? తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్?తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్ ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది.. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టి అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు ఠాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. అయితే సీఐడీ మాత్రం తెలిసి చేసినా, తెలియక చేసినా సరే తప్పే అని.. చర్యలు తప్పవని చెబుతోంది. గతంలో కూడా ప్రకాశ్ ఓ సారి విచారణకు వచ్చాడు.

ఉత్తేజిత దినపత్రిక



# లోన్ వడ్డీ రేట్లు పెంపు..

కొత్త ఏడాదిలో మీరు హోమ్ లోన్, పర్సనల్ లోన్ వంటివి తీసుకోవాలని భావిస్తున్నారా? మీకో అలర్ట్. ఐసీఐసీఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ సహా మరో రెండు బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాయి. ఆయా బ్యాంకుల్లో కొత్త వడ్డీ రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. రుణాలు తీసుకునే వారికి పలు బ్యాంకులు ఝలక్ ఇచ్చాయి. ఎంపిక చేసిన టెన్యూర్లపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్లు పెంచాయి. దీంతో రుణాలపై వడ్డీ రేట్లు పెరుగుతాయి. అందులో ఐసీఐసీఐ బ్యాంక్ 10 బేసిస్ పేయింట్ల మేర ఎంసీఎల్ఆర్ రేటు పెంచింది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ 5 బేసిస్ పాయింట్లు, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచింది. ఈ క్రమంలో జనవరి 1, 2024 తర్వాత ఐసీఐసీఐ బ్యాంక్, పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంకుల్లో లేటెస్ట్ ఎంసీఎల్ఆర్ రేట్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం.

ఐసీఐసీఐ బ్యాంక్ లెండింగ్ రేట్లు..

ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్ సైట్ ప్రకారం.. ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్లు పెంచింది. జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. కొత్త రేట్ల ప్రకారం ఓవర్ నైట్ రేటు 8.6 శాతం, నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.6 శాతానికి పెంచింది. అలాగే మూడే నెలలో ఎంసీఎల్ఆర్ రేటు 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెంచింది. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 9 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 9.10 శాతానికి పెంచింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్.. బంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచింది. కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి తీసుకొచ్చింది.



దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతానికి పెంచింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.30 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.60 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటును 8.70 శాతానికి పెంచింది.

యెస్ బ్యాంక్.. యెస్ బ్యాంకులో ఎంసీఎల్ఆర్ కొత్త రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చాయి. ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 9.2 శాతంగా ఉంది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 9.45 శాతం, మూడు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 10.25 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 10.50 శాతంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ ప్రకారం.. జనవరి 1, 2024 నుంచి ఎంసీఎల్ఆర్ రేటును 5 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు బ్యాంక్ తెలిపింది. దీంతో ఓవర్ నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 8 శాతానికి చేరింది. నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 8.25 శాతం, మూడు ఎంసీఎల్ఆర్ వడ్డీ రేటు 8.40 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.60 శాతంగా ఉండగా.. ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.80 శాతంగా ఉంది.

# కొత్త పనులను గుర్తించండి: ఏపీఓ రామన్న




సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 12

ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026-2027 వార్షిక సంవత్సరానికి గ్రామాలలో కొత్త పనులను గుర్తించాలని ఏపీఓ రామన్న, జే.ఈ రంగస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. బుధవారం సి.బెళగల్ ఎంపీడీఓ కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ రామన్న మాట్లాడుతూ సి.బెళగల్ మండలంలోని 22000 ఉపాధి హామీ శ్రామికులకు గాను 18000 మందికి ముఖ ఆధారిత ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేశామని, మిగతా 4000 మంది ఉపాధి హామీ శ్రామికులకు ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు, అసిస్టెంట్లకు సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల తోటల పెంపకం చేపట్టే రైతుల వివరాలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు గుర్తించారు. అలాగే ఇప్పటివరకు పూర్తయిన ఉపాధి హామీ పనుల వర్క్ ఫైళ్ళలను సిద్ధం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# క్రెడిట్ స్కోర్ చెక్ చేస్కుంటున్నారా?

లోన్ తీసుకునే వారికి, క్రెడిట్ కార్డులు పొందాలనుకున్నా.. తక్కువ వడ్డీకి రుణం కావాలన్నా.. క్రెడిట్ స్కోరు కీలక పాత్ర పోషిస్తుందన్న సంగతి తెలిసిందే. ఇది 750 కంటే ఎక్కువ ఉంటే.. మెరుగైన క్రెడిట్ హిస్టరీ ఉన్నట్లు భావిస్తారు. అయితే దీనిని ఎలా చెక్ చేసుకోవాలో చాలా మందికి తెలియదు.




ఇప్పుడు ఫోన్‌పే యూపీఐ యాప్‌లోనే క్రెడిట్ స్కోరు చెక్ చేసుకునే వీలుంది.

ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే యూజర్ల అవసరాలకు అనుగుణంగా కొత్త కొత్త ఫీచర్లు తీసుకొస్తోంది. తాజాగా క్రెడిట్ అనే ఒక కొత్త ఫీచర్ లాంఛ్ చేసింది. దీంట్లో సిబిల్ స్కోరుతో పాటు క్రెడిట్ స్కోరు బిల్లు.. రుణ చెల్లింపుల సమాచారాన్ని సమర్థంగా నిర్వహించుకోవచ్చు. ఇంకా క్రెడిట్ కార్డుల నిర్వహణ, బిల్ పేమెంట్స్, రుణ వాయిదాల చెల్లింపుల వివరాల్ని కూడా ఈ ఫీచర్‌తో సమర్థంగా మేనేజ్ చేసుకోవచ్చని తెలిపింది ఫోన్‌పే. ఇప్పుడు ఈ యాప్‌లో ఉచితంగానే సిబిల్ స్కోరు చెక్ ఎలా చేసుకోవాలనే దాని గురించి తెలుసుకుందాం. ఫోన్‌పే యాప్ ఓపెన్ చేయగానే.. హోం పేజీలోనే క్రెడిట్ అనే ట్యాబ్ కనిపిస్తుంది. ఒకవేళ అది కనిపించకుంటే యాప్ అప్డేట్ చేసుకోవాలి. క్రెడిట్‌పై క్లిక్ చేస్తే.. క్రెడిట్ స్కోరు ఫర్ ఫ్రీ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దాని కింద చెక్ నౌ అనే బటన్‌పై క్లిక్ చేయాలి. క్రెడిట్ స్కోరు మీకు అక్కడ కనిపిస్తుంది. ఈ స్కోరును ఎక్స్‌పీరియన్ క్రెడిట్ బ్యూరో అందిస్తుంది. ఈ స్కోరుతో పాటు సకాలంలో పేమెంట్స్, క్రెడిట్ వినియోగ పరిమితి, క్రెడిట్ ఏజ్, క్రెడిట్ మిక్స్, లోన్ ఎంక్వైరీలు వంటి ఇతర సమాచారం కూడా చూసుకోవచ్చు.

ఈ ఫీచర్లో మేనేజ్ క్రెడిట్స్, లోన్ ప్రొఫైల్, పేమెంట్ డ్యూస్ వంటి 3 ఆప్షన్లు కనిపిస్తాయి. వీటితో క్రెడిట్ కార్డుల మేనేజ్‌మెంట్, రుణ చెల్లింపులు వంటి సమాచారం సమర్థంగా నిర్వహించుకోవచ్చని తెలిపింది ఫోన్‌పే. సంబంధిత సమాచారాన్ని ఎంటర్ చేసి ఎప్పటికప్పుడు బిల్, ఈఎంఐ పేమెంట్ స్థితి సమీక్షించుకోవచ్చు కూడా. అయితే ఫోన్‌పేలో లాగిన అయ్యాక.. ఫోన్ నంబర్.. పాన్ కార్డుతో లింక్ అయిన నంబర్ ఒకటే అయి ఉండాలి. ఇక సిబిల్ స్కోరు లోన్ రావడంలో.. క్రెడిట్ కార్డుల్ని పొందడంలో కీలకంగా వ్యవహరిస్తుంటుందన్న సంగతి తెలిసిందే. 750 ఆపైన క్రెడిట్ స్కోరు ఉంటే.. మెరుగైనదిగా భావిస్తుంటారు. అంతకంటే తక్కువ ఉంటే యావరేజ్, బిలో యావరేజ్ కేటగిరీల కింద ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోరు ఉంటే ఈజీగా లోన్లు రావడమే కాకుండా.. ఎక్కువ లిమిట్‌తో క్రెడిట్ కార్డులు పొందొచ్చు. ఇంకా.. లోన్ వడ్డీ రేట్లలో రాయితీ కూడా ఉండొచ్చు. దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందే వీలుంటుంది.

# ఆ స్కీమ్‌తో అధిక లాభం!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ న్యూఇయర్ గిఫ్ట్ అందించింది. తమ కస్టమర్లకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచింది. ఈ స్పెషల్ స్కీమ్ ద్వారా అధిక వడ్డీ రేట్లు కల్పిస్తోంది. అయితే మరో స్కీమ్ లో వడ్డీ రేటు కోత పెట్టింది. తాజా వడ్డీ రేట్ల సవరణ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ కస్టమర్లకు నూతన సంవత్సర గిఫ్ట్ అందించింది. రూ.2 కోట్ల లోపు ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. తాజాగా పలు టెన్యూర్లపై వడ్డీ రేట్లను ఏకంగా 45 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఇదే సమయంలో మరికొన్నింటిపై తగ్గించింది. ఈ సవరించిన కొత్త వడ్డీ రేట్లు జనవరి 1, 2024 నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది.

వడ్డీ రేట్లు పెరిగిన టెన్యూర్లు ఇవే.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తాజాగా వివిధ టెన్యూర్లపై వడ్డీ రేట్లు పెంచింది. అందులో 180 రోజుల నుంచి 270 రోజుల మెచ్యూరిటీ టెన్యూర్ పై జనరల్ కస్టమర్లకు వడ్డీ రేటు 5.5 శాతంగా ఉండగా దానిని 6 శాతానికి పెంచింది. అలాగే 271 రోజుల నుంచి ఏడాది లోపు ఉండే డిపాజిట్లపై వడ్డీ రేటును గరిష్ఠంగా 45 బేసిస్ పాయింట్లు




పెంచింది. దీంతో ప్రస్తుతం 5.80 శాతంగా ఉన్న వడ్డీ రేటు 6.25కి చేరింది. అలాగే 400 రోజుల టెన్యూర్ గల డిపాజిట్లపై వడ్డీ రేటును 45 బేసిస్ పాయింట్లు పెంచి 6.80 శాతం నుంచి 7.25 శాతానికి చేర్చింది. అయితే, ఇదే సమయంలో 444 రోజుల స్పెషల్ స్కీమ్ వడ్డీ రేట్లను తగ్గించింది. 45 బేసిస్ పాయింట్లు కోత పెట్టి ప్రస్తుతం 7.25 శాతం ఉన్న వడ్డీ రేటును 6.80 శాతానికి తగ్గించింది.

# సైన్యంలో చేరిన దొంగ.. సైలెంట్‌గా చోరీలు.. ప్రధానితో ఫోటో!



ఇజ్రాయెల్‌పై గాజా స్ట్రిప్ నుంచి ఆకస్మిక దాడి చేసిన హమాస్ మిలిటెంట్లను నామరూపాలు లేకుండా చేయాలని ఇజ్రాయెల్ సైన్యం కంకణం కట్టుకుని యుద్ధంలోకి దిగింది. అయితే ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అనుకోని షాక్ ఎదురైంది. ఎందుకంటే తన సైన్యంలోనే ఓ దొంగ చొరబడ్డాడు. ఆర్మీలో పని చేస్తూనే ఆయుధాలు, మందు గుండు.. సైలెంట్‌గా ఎత్తుకెళ్లాడు. చివరికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం 3 నెలలుగా కొనసాగుతూనే ఉంది. గాజా స్ట్రిప్‌ను అష్ట దిగ్భందనం చేసిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్.. హమాస్ ఉగ్రవాదులను వెంటాడి మరీ హతమార్చుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ చేస్తున్న చిన్న చిన్న పొరపాట్ల వల్ల.. హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ సహా ఇతర దేశాల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మరోవైపు.. హమాస్ ఉగ్రవాదులు కూడా ఇజ్రాయెల్ సైన్యానికి అప్పుడప్పుడు ఝలక్ ఇస్తున్నారు. అయితే తాజాగా బయటికి వచ్చిన ఓ విషయం ఇజ్రాయెల్ సైన్యానికి పెద్ద షాక్‌ను ఇచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోకి చొరబడిన ఓ దొంగ ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని ఎత్తుకెళ్లాడు. 35 ఏళ్ల రాయ్ యాఫ్రాఖ్ అనే వ్యక్తి ఇజ్రాయెల్ సైన్యం నుంచి ఆయుధాలు ఎత్తుకెళ్తూ ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌కు అడ్డంగా బుక్ అయ్యాడు. అతని గురించి ఆరా తీసిన ఇజ్రాయెల్ ఆర్మీ.. ఎట్టకేలకు పట్టుకుంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్‌లోనే పనిచేస్తున్నట్లు ఫేక్ ఐడీ కార్డ్ సృష్టించుకున్న రాయ్ యాఫ్రాఖ్.. సైన్యంలో పనిచేస్తూనే తన పని కానిచ్చాడు. ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన తుపాకులు, మందుగుండు సామాగ్రిని దొంగిలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయించాలని పకడ్బందీ ప్లాన్ వేశాడు. ఈ క్రమంలోనే అక్టోబరు 7 వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ దాడితో ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ -ఐడీఎఫ్ ఆయుధాగారం అయిన బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి వెళ్లేందుకు ప్రణాళికలు వేసుకున్నాడు. ముందుగా సైన్యాధికారి దుస్తులు ధరించిన రాయ్ యాఫ్రాఖ్.. సైన్యంలోకి చొరబడ్డాడు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణమంత్రి యోవ్ గలాంట్ హెలికాప్టర్‌లో సైన్యాన్ని కలిసేందుకు వెళ్లగా.. అదే అదనుగా భావించిన రాయ్ యాఫ్రాఖ్.. వారి దగ్గరకు వెళ్లి ఫొటోలు కూడా తీసుకున్నాడు. అతని ప్లాన్‌కు ఆ ఫొటోలు మరింత సపోర్ట్‌గా నిలిచాయి. సైన్యంలో ఉన్నతాధికారి హోదాతో ఒక ఫేక్ ఐడీ కార్డును తయారు చేసుకున్నాడు. ఇక ఇజ్రాయెల్ సైన్యంలో కీలకంగా వ్యవహరించాడు.

ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడుల తర్వాత.. గాజాలో చేపట్టిన ఆపరేషన్‌లలోనూ పాల్గొన్నాడు. ఈ ఆపరేషన్లలో కొన్ని టీమ్‌లను ముందుండి నడిపించాడు కూడా. ఇక గాజాలో సొరంగాల్లో ఇజ్రాయెల్ సైన్యంతో కలిసి పాల్గొన్నాడు. గాయాలైన ఇజ్రాయెల్ సైనికులకు ప్రథమ చికిత్సలు కూడా చేశాడు. యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, షిన్‌బెట్ సీక్రెట్ ఏజెంట్‌గా తనను తాను ఇజ్రాయెల్ సైనికులకు పరిచయం చేసుకున్నాడు. సమయం దొరికినపుడల్లా అసాల్ట్ రైఫిళ్లు, పిస్టళ్లు, తూటాలు, మందు గుండు సామాగ్రి.. స్మోక్ గ్రనేడ్లను ఎత్తుకెళ్లేవాడు. ఎవరికీ అనుమానం రాకుండా చోరీలు చేసేవాడు. వీటితోపాటు హమాస్ ఉగ్రవాదులను చంపిన తర్వాత వారి వద్ద ఉండే తుపాకులు, తూటాలను ఎత్తుకొచ్చేవాడు. అయితే ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన ఆయుధాలు, మందుగుండు సామాగ్రి మాయమవడాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పసిగట్టింది. దీంతో గత నెల 17 వ తేదీన సైనికులు, ఆయుధాలపై ఐడీఎఫ్ నిఘా పెట్టింది. ఈ క్రమంలోనే ఆదివారం రాయ్ యాఫ్రాఖ్ ఐడీఎఫ్‌కు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్, ఛానల్-12 ధృవీకరించాయి. అనంతరం రాయ్ యాఫ్రాఖ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపింది. ఆతని ఇంట్లో భారీగా తుపాకులు, ఐఈడీలు, గ్రనేడ్లను స్వాధీనం చేసుకున్నట్లు టెల్ అవీవ్ పోలీసులు తెలిపారు. రాయ్ యాఫ్రాఖ్‌పై మోసం, దొంగతనం సహా 5 అభియోగాలు మోపినట్లు వెల్లడించారు. ఈ అభియోగాలతో రాయ్ యాఫ్రాఖ్‌కు గరిష్ఠంగా 36 ఏళ్ల జైలు శిక్షపడే అవకాశముందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని.. స్వచ్ఛందంగా ఇజ్రాయెల్ సైన్యంలో పని చేసేందుకే వచ్చినట్లు చెప్పుకొచ్చాడు.

# సునామీ భయాలు

సోమవారం సంభవించిన భారీ భూకంపం జపాన్‌ను చిన్నాభిన్నం చేసింది. ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటుండటంతో జపాన్ వాసులు నిద్రలేని రాత్రిని గడిపారు. సోమవారం నుంచి 155 సార్లు భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ భారీ భూకంపం ధాటికి ఆస్తి, ప్రాణ నష్టం భారీగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు.. సునామీ రావచ్చనే హెచ్చరికలు మరింత భయాన్ని కలిగిస్తున్నాయి. కొత్త సంవత్సరం వేళ ప్రపంచం అంతా ఆనందంలో మునిగిపోతుంటే జపాన్ మాత్రం వరుస భూకంపాలతో వణికిపోయింది. సోమవారం భారీ భూకంపం ధాటికి కకావికలమైన జపాన్‌లో ఆ తర్వాత వరుసగా ప్రకంపనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

ఇప్పటివరకు 155 సార్లు జపాన్‌లో భూమి కంపించినట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇక భూకంపం ధాటికి వేల ఇళ్లు, భవనాలు నేలకూలాయి. మరికొన్ని పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. మరోవైపు.. మృతుల సంఖ్య కూడా పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

ఇప్పటివరకు జపాన్ భూకంపాల్లో చనిపోయిన వారి సంఖ్య 20 దాటినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అయితే ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఇక భూకంప తీవ్రత ఎక్కువగా ఉన్న సముద్ర తీర ప్రాంతం అయిన ఇషికావాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే జపాన్ వాతావరణ సంస్థ సోమవారం జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తగ్గించడం కాస్త ఊరట కల్పిస్తోంది. కానీ మరోసారి భూ ప్రకంపనలు, సునామీ వచ్చే ప్రమాదం ఉందని జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ఇషికావా ప్రిఫెక్చర్‌లోని పలు నగరాల్లో సునామీ అలలను స్థానిక అధికారులు గుర్తించారు. వాజిమా ప్రాంతంలో 1.2 మీటర్లు, కనజావా ప్రాంతంలో 90 సెంటీమీటర్ల ఎత్తులో అలలు ఎగిసిపడ్డట్లు తెలిపారు. ఇషికావాలో 50 కి పైగా ఇళ్లు కుప్పకూలినట్లు సమాచారం వచ్చినట్లు స్థానిక ఫైర్ కేంద్రం వెల్లడించింది. మరోవైపు వాజిమా నగర కేంద్రంలో ఉన్న ఓ భవనంలో మంటలు చెలరేగి మరో 50 స్టోర్లు, ఇళ్లకు కూడా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. తీర ప్రాంతమైన ఇషికావా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవార సాయంత్రం 4 గంటలకు 7.6 తీవ్రతతో భూకంపాలు వరుసగా వచ్చాయని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. దీంతో జపాన్ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రోడ్లపై పగుళ్లు ఏర్పడ్డాయి. నీటి సరఫరా పైప్‌లైన్లు దెబ్బతినడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. బుల్లెట్ రైలు సేవలు నిలిచిపోగా.. మొబైల్ నెటవర్క్‌లు కూడా ఆగిపోయినట్లు పేర్కొన్నారు.

మరోవైపు ఇషికావా ప్రిఫెక్చర్‌లోని షికా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో పేలుడు సంభవించిందని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ తెలిపింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే కరెంట్ ఆగిపోయిందని.. కానీ బ్యాకప్ సిస్టమ్‌లను ఉపయోగించుకొని 2 అణు రియాక్టర్‌లు పని చేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు.. జపాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం దక్షిణ కొరియాను కూడా తాకిందని ఆ దేశ అధికారులు వెల్లడించారు. దక్షిణ కొరియా తీర ప్రాంతాల్లో పలు చోట్ల సునామీ అలలను గుర్తించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరోసారి భారీ ఎత్తున అలలు ఎగిసిపడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశాయి. తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించాయి. జపాన్‌లో సోమవారం సంభవించిన భూకంపాల్లో భారీగా నష్టం సంభవించినట్లు ఆ దేశ ప్రధాని ఫుమియో కిషిదా తెలిపారు. చాలా మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. భవనాలు కూలిపోయాయని.. అగ్ని ప్రమాదాలు సంభవించినట్లు పేర్కొన్నారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు



కొనసాగుతున్నాయని.. వాటిని స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కుప్పకూలిన భవనాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

# జైలులో షాక్..



పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పాక్ ప్రధానిగా పని చేసిన ఇమ్రాన్ ఖాన్ మరోసారి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి మరోసారి ప్రధాని పదవిని చేపట్టాలని భావించినా.. ఆ ఆశలు అడియాశలు అయ్యే అవకాశాలు కల్పిస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో జరగనున్న పాక్ జాతీయ ఎన్నికలకు సంబంధించి ఇమ్రాన్ ఖాన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరిం చింది. ఆయన రెండు స్థానాల నుంచి పోటీ చేసేందుకు నామ పత్రాలు దాఖలు చేయగా.. ఆ రెండు పాకిస్థాన్‌లో రాజకీయ వేడి రాజుకుంటోంది. వచ్చే నెలలో జరగనున్న పాక్ ఎన్నికల్లో పోటీకి మాజీ ప్రధానులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఆయన లండన్ నుంచి పాక్‌కు తిరిగి వచ్చి ఎన్నికల ప్రచార ర్యాలీల్లో పాల్గొం టున్నారు.

దీంతోపాటు గతేడాది ప్రధాని పదవి నుంచి అనర్హుడిగా ప్రకటించబడిన ఇమ్రాన్ ఖాన్ కూడా పోటీ చేస్తానని చెప్పారు. ప్రస్తుతం తోషాఖానా కేసులో జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆయన వేసిన 2 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో ఇమ్రాన్ ఖాన్ ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనేదానిపై సందిగ్ధం నెలకొంది. లాహోర్ (ఎన్‌ఏ- 122), మియావలీ (ఎన్‌ఏ- 89) స్థానాల నుంచి ఇమ్రాన్ ఖాన్ నామినేషన్ వేశారు. అయితే తోషాఖానా అవినీతి కేసులో దోషిగా తేలడంతో ఐదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై పాకిస్థాన్ ట్రయల్ కోర్టు అనర్హత వేటు వేసింది. అయితే ఈ తీర్పును ఇమ్రాన్ ఖాన్ ఇస్లామాబాద్ హైకోర్టులో అప్పీల్ చేయగా.. దానిపై స్టే విధించింది. అయితే తోషాఖానా కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు పడిన మూడేళ్ల శిక్షను నిలిపేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు తీర్పునిచ్చినా ఎన్నికల సంఘం నామినేషన్లు తిరస్కరించడం గమనార్హం. దీంతోపాటు నామినేషన్లలో ఆయనను ప్రతిపాదించిన వారు సంబంధిత నియోజకవర్గా లకు చెందినవారు కాదనే అభ్యంతరాలు, ఇతర అభియో గాలు ఉన్నాయి. అయితే ఆయన సంబంధిత అభ్యంతరా లతో ఏకీభవించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు.. ఆయన నామినేషన్లను తిరస్కరించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇక ఇమ్రాన్ ఖాన్‌తోపాటు పలు కీలక నేతల నామినేషన్లను కూడా ఎన్నికల సంఘం తిరస్కరిం చింది. మాజీ విదేశాంగ మంత్రి షా మహ్మద్ ఖురేషీ, మరో మాజీ మంత్రి హమ్మద్ అజర్ నామినేషన్లు కూడా తిరస్కరణకు గురయ్యాయి. అయితే తిరస్కరణకు గురైన నామినేషన్లకు సంబంధించి వారు జనవరి 3 వ తేదీ లోపు అప్పీల్ చేసే అవకాశాన్ని కల్పించారు. జనవరి 10 వ తేదీలోపు అప్పిలేట్ ట్రైబ్యునల్ దీనిపై నిర్ణయం తీసుకోనుంది. ఇక ఈ ఏడాది ఫిబ్రవరి 8 వ తేదీన పాకిస్థాన్‌లో ఎన్నికలు జరగనున్నాయి.

# ఎస్వీబీసీ నిర్వహణపై టిటిడి ఈవో సమీక్ష

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్12**



శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా ప్రసారాలు అందించేందుకు, ఉద్యోగులు ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వహించేందుకు, పాలన పారదర్శకంగా ఉండేలా, వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో జరిగిన ఎస్వీబీసీ బోర్డు మీటింగ్ లో సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఎస్వీబీసీలోని మానవ వనరులు, ఆర్థిక వ్యవహారాలు, ఉత్పత్తి, సరఫరా, నిల్వలు తదితర విభాగాల అంశాలను ఒకే సమగ్ర సాఫ్ట్ వేర్ వ్యవస్థలో సమన్వయం చేసేందుకు సంస్థ వనరుల సమగ్ర ప్రణాళికా వ్యవస్థను (ఎంటర్ ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్) తీసుకురావాలని సూచించారు. అంతేకాక, ఇప్పటి వరకు ఎస్వీబీసీలో ఫైల్స్ ను భౌతికంగా తీసుకువచ్చి రోజువారి, నెలవారీ కార్యక్రమాలకు సంబంధించి అనుమతులు తీసుకుంటున్నారని, ఇకపై తదితర అంశాలను ఈ – ఆఫీస్ ద్వారా నిర్వహించే ప్రక్రియను చేపట్టాలన్నారు. ఈ – ఆఫీస్ ద్వారా సాంకేతికత సేవలను సంస్థలో అమలు చేయడం ద్వారా రికార్డులను పటిష్టంగా, వ్యవస్థలు నిర్మాణాత్మకంగా మార్చవచ్చన్నారు. ఎస్వీబీసీలో ఆర్థిక అంశాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రభుత్వం నుండి లేదా అటానమస్ సంస్థ నుండి ప్రత్యేకంగా అకౌంట్స్ ఆఫీసర్ ను నియమించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ ఇంఛార్జి సీఈవో శ్రీ డి. ఫణికుమార్ నాయుడు, ఎఫ్ఏ అండ్ సీఏవో శ్రీ ఓ. బాలాజీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటకు విత్తన శుద్ధి తప్పనిసరి: ఎ. ఓ మల్లేష్ కుమార్




**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 12**

రైతులు మొక్కజొన్న విత్తనం వేసే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని సంగాల, గుండ్రేవుల గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ ప్రస్తుతం రబీలో సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న, శనగ పంటలను పంటలను పరిశీలించారు. ప్రస్తుతం మొక్కజొన్నలో తీసుకోవలసిన సమగ్ర, సస్యరక్షణ గురించి రైతులకు సూచించారు. మొక్కజొన్న విత్తనం వేసే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం అంతర పంట ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. మొక్కజొన్నలో గొంగళి పురుగు, కత్తెర పురుగు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతు సేవా కేంద్రం ఇన్చార్జులు దేవకుమార్, సోమేశ్వరి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నవంబరు 16న శ్రీనివాసమంగాపురంలో కార్తీక వనభోజనం

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్12.**



టిటిడికి అనుబంధంగా ఉన్న శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నవంబరు 16న కార్తీక వనభోజన కార్యక్రమం జరుగనుంది. ఈ కారణంగా నిత్య కల్యాణోత్సవం ఆర్జిత సేవ రద్దయింది. పవిత్రమైన కార్తీక మాసంలో ఇక్కడ వనభోజన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఉదయం 7 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లి ఉదయం 9 గంటలకు శ్రీవారి మెట్టు వద్దగల పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఉదయం 10 నుంచి 11 గంటల వరకు స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. ఆ తరువాత అలంకారం, వనభోజనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అక్కడి నుండి సాయంత్రం 4 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

# బేతంచెర్లలో ఘనంగా యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల పట్టణంలో ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా107వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలోబుధవారం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ నవంబర్.11.1919 వ సంవత్సరంలోముంబైలోవ్యవస్థాపకుడు సెట్ సీతారాం పోద్దార్ స్థాపించాడని అన్నారు.నాటి నుంచి నేటి వరకు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతుందని అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీఎం రవీంద్ర నాయక్,సిబ్బంది సందీప్,శ్రీను,చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్ తనిఖీ చేసిన ఎంపీడీఓ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 12**




సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామ సచివాలయం -2 నందు నిర్వహించిన మెడికల్ క్యాంపును సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ బుధవారం తనిఖీ చేశారు. అనంతరం మహిళలు గర్భం దాల్చినప్పుడు,తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది నిత్యం ప్రజలకు, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం గ్రామస్తులకు ఐవిఆర్ యస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సునీల్ రాణి, సిద్ధప్ప తదితరులు ఉన్నారు.

# మెడికల్ కాలేజ్ లను ప్రవేటికరణ చేయడం చాలా దుర్మార్గం






**:మెడికల్ కాలేజ్ ప్రవేటికరణ ఉపసంహరించే వరకు మా ఉద్యమం ఆగదు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 12:**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా పిపిపి విధానం ద్వారా మెడికల్ కళాశాలలను నిర్వహించాలని దుర్మార్గపు ఆలోచనను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరుతూ లి వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డా"సుదీర్ దారా ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని పటేల్ కూడలి నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ,సేవ్ మెడికల్ కాలేజ్ అంటూ ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు వైసీపీ నేతలు....అనంతరం డా"సుదీర్ దారా మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకత తీవ్రంగా వచ్చిందని,చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ప్రజాప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా భూ ఆక్రమణలు పెరిగిపోయాయని తెలిపారు.పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు మేలు చేయాలన్న లక్ష్యంతో మెరుగైన వైద్యంతో పాటు వైద్య విద్యను పేదలకు చేరువ చేయాలని ముందుకెళ్లారని అన్నారు. వైఎస్ జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. రూ.3 వేల కోట్లు ఖర్చు చేశాం. వైసీపీ హయాంలోనే ఏడు మెడికల్ కళాశాలల పూర్తి చేసి ఐదింట్లో తరగతులు ప్రారంభించాం. మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయి. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 మెడికల్ కళాశాలలను తన వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నాం. అక్టోబర్ 10వ తేదీ నుంచి ప్రారంభమైన ప్రజా ఉద్యమంలో అన్ని వర్గాలు భాగస్వాములు చేసుకుని ముందుకు వెళ్ళమని అన్నారు.గత ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా నిలిచిన వాళ్లు కూడా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారని,చంద్రబాబు తన నిర్ణయాన్ని మార్చుకుని ప్రభుత్వం ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలు చేపట్టాలని లేక పోతే ప్రజా ఉద్యమంలో ఓటమి తప్పదని హెచ్చరించారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేయలేమని సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి చెప్పడం సిగ్గుచేటు. ఏడాదికి రూ.1000 కోట్లు ఖర్చు చేసినా 10 మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయి.ఆ మాత్రం ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయడం లేదు? ప్రభుత్వ మెడలు వంచేందుకు వామపక్షాలు, ప్రజా సంఘాలు,మేధావులు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు అన్నారు.

# బిజెపి మహిళా మోర్చా తిరుపతి రూరల్ అధ్యక్షురాలుగా పుష్పరెడ్డి





**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్12**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమితులైన నిషీదరాజుకు తిరుచానూరులో బుదవారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు బిజెపి నేతలు హాజరై నిషీధరాజుకు పెద్ద ఎత్తున సన్మానం చేసి అంభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో తిరుచానూరుకు చెందిన విజయ గణపతి ఆలయ ధర్మకర్త, బిజెపి నాయకురాలు పుష్పరెడ్డి తిరుపతి రూరల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నిషీధరాజుకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలాఆనంద్, శ్రీకాళహస్తిరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా విశాలాక్షి , బిజెపి సీనియర్ మహిళా నాయకురాలు గాలి పుష్ప లత,

తిరుచానూరు బిజెపి నాయకులు విజయ్ కుమార్, ఇంద్రా రెడ్డి, రూపేష్ కుమార్, నాగరాజు రెడ్డి, రమణ తదితరులను తన భర్త టాక్ ఆఫ్ ది టౌన్ పత్రిక అధినేత మునిరామ్ రెడ్డితో

కలిసి పుష్పారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులను అభినందిస్తూ పార్టీ కోసం, హిందూ ధర్మం కోసం, సమాజం పట్ల మీరు చేస్తున్న సేవలకు తగిన గుర్తింపు లభించిందని కొనియాడారు.

# పేదల సొంతింటి కల సాకారం.






## 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వం లక్ష్యం.

**నందికొట్కూరు. సంక్షేమ సాక్షి, నవంబర్ 12.**



పేదల సొంతింటి కల నేడు సాకారమవుతున్న చరిత్రాత్మక రోజు. అందరికీ సొంతిళ్లన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.బుధవారం నందికొట్కూరు పట్టణంలో ప్రధాన మంత్రి అవాజ్ పథకం కింద నూతనంగా మంజూరైన పక్కా గృహాల లబ్ధిదారులకు 5వ సచివాలయం నందు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన గృహాల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తిచేశామన్నారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ప్రభుత్వ సాయం అందిస్తుందన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం మా ప్రభుత్వం లక్ష్యమన్నారు. వైసీపీ ప్రభుత్వంలోపేదలందరికీ ఇళ్లని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. సెంటు పట్టా పేరుతో జగన్ ముఠా కోట్ల రూపాయలు దోచుకుందని విమర్శించారు.పేదవాడి ఇంటికి సెంటు ఇచ్చి తాను మాత్రం విలాస ప్యాలెస్లో సేదతీరారని ఏద్దేవచేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బేబీ, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు చిన్న రాజు, ధర్మారెడ్డి, జాకీర్ హుస్సేన్, నందికొట్కూరు సహకార సొసైటి చైర్మన్ మూర్తుజావలి, టీడీపీ. నాయకులు జమీల్, శాలు, అబ్దుల్లా, రసూల్, కళాకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రంగాపురంలో వ్యక్తి దారుణ హత్య

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోఅర్ధరాత్రి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు గ్రామానికి చెందిన మహబూబ్ బాషా 40 ను దుండగులు హత్య చేసినట్లు తెలుస్తోంది సమాచారం తెలుసుకున్న సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు,ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.హత్యకు గల కారణాల పై ఆరా తీస్తున్నారు.దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం.

**ఉత్తేజిత ప్రతినిధి..నందికొట్కూరు.. నవంబర్ 12.**



నందికొట్కూరు పట్టణ వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు జగన్ రఫీ తండ్రి వైసీపీ నాయకులు దూదేకుల పెద్ద ముర్తుజావలి ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త డా. సుధీర్ ధారా బుధవారం రఫీ కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తలకు వైసీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జబ్బార్, పట్టణ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, చేనేత విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పాణ్యం నాగరాజు, వైసీపీ నాయకులు బాబు, బొల్లెద్దుల రవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ ప్రజలారా పారాహుషార్ !

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు. ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడారో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం.

# పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం

**ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు**

**టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు**



న్యూఢిల్లీ: దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన, దేశ రాజధాని దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు. శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉమర్ ఎంబీబీఎస్, ఎండీ పూర్తి చేశాడు. కొన్నాళ్లు.. జీఎంసీ అనంతనాగ్‌లో సీనియర్ రెసిడెంట్‌గా ఉన్నాడు. అనంతరం ఫరీదాబాద్ లోని అల్ ఫలాహ్ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సోషల్ మీడియా వేదికగా తీవ్రవాద భావజాలానికి గురైన డాక్టర్లలో ఉమర్ కూడా ఒకడు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఉగ్రవాద ఆపరేషన్‌లో పలువురు డాక్టర్లను భద్రతాధికారులు అరెస్టు చేశారు. వారితో ఉమర్‌కు కూడా సంబంధాలు ఉన్నాయని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అరెస్టయిన డా.అదిల్‌కు ఉమర్ సన్నిహితుడు అని, గతంలో వీరిద్దరూ అనంత్‌నాగ్‌లో కలిసి పనిచేసినట్లు కనుగొన్నారు. వారి అరెస్టు నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్..ఈ పేలుడుకు పాల్పడినట్లు నిఘా వర్గాలు అనుమాని స్తున్నాయి. ఇక, తాజా పేలుడు నేపథ్యంలో ఉమర్ కుటుంబసభ్యులను పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడి సోదరులు జహూర్, ఆషిక్ నబీలను కూడా అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం ఉమర్ తన తల్లికి ఫోన్ చేసి.. లైబ్రరీలో చదువుకోవడంలో బిజీగా ఉన్నందున తనకు ఫోన్ చేయొద్దని పేర్కొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో తన ఫోన్‌ను కూడా స్విచ్ ఆఫ్ చేశాడు. పేలుడుకు కారణమైన కారులో ఓ వ్యక్తి శరీర భాగాలను అధికారులు గుర్తించారు. ఇవి ఉమర్‌వా, కావా అని తెలుసు కునేందుకు అతడి కుటుంసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దిల్లీ పేలుడులో ఉమర్‌తో పాటు మరో ముగ్గురు వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. వారు తారిఖ్ అహ్మద్ మాలిక్, ఆమిర్ రషీద్, ఉమర్ రషీద్‌గా గుర్తించారు. ఈ క్రమంలో ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న డా.ఉమర్ మహమ్మద్ ముఖచిత్రం బయటపడింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట సమీపంలో పేలిన వైట్ హ్యుండాయ్ ఐ20కారు ఉమర్‌కు చెందినదిగా పోలీసులు తేల్చారు. ఈ దుర్ఘటనలో 12 మంది మరణించగా, 20 మంది క్షతగాత్రులయ్యారు. దీనిని ఆత్మాహుతి బాంబర్‌గా అనుమానిస్తున్న పోలీసులు.. అతడి ముఖాన్ని యాక్సెస్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి జమ్ము కశ్మీర్ అతడి తల్లి, సోదరులను దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టింది. జమ్ము కశ్మీర్, హరియాణా పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో 'వైట్ కాలర్' టెర్రర్ మాడ్యూల్‌లో సోమవారం అరెస్టైన ఇద్దరు వైద్యులు అదిల్ అహ్మద్ రాథర్, ముజామ్మిల్ షకీల్‌లతో ఇతడికి సాన్నిహిత్యం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. కొన్ని రోజులుగా మాడ్యూల్‌లో ఉన్న ఆ ఇద్దరు కీలక సభ్యులను అరెస్ట్ చేసిన దర్యాప్తు బృందం.. వారి నుంచి సుమారు 2,900 కిలోల అనుమానిత పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుంది. విషయం తెలుసుకున్న ఉమర్.. ఫరీదాబాద్ నుంచి పరారయ్యాడు. అతడు భయాలోందనకు గురై ఇలా ఆత్మాహుతి బాంబుదాడికి పాల్పడినట్టు సమాచారం. ఈ దాడి చేసేందుకు ఉమర్, అతడి సన్నిహితులు అమ్మోనియం నైట్రేట్ ఇంధన ఆయిన్‌ను వినియోగించారు. కారులో డిటోనేటర్‌ను ఉంచి లాల్‌ఖిలా సమీపంలో రద్దీగా ఉండే ప్రదేశంలో ఈ ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఎర్రకోట సమీపంలో పేలిన హ్యుండాయ్ ఐ20 వాహనం.. బాదర్‌పూర్ సరిహద్దు నుంజి ఢిల్లీలోకి ప్రవేశించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలలో నిక్షిప్తమయ్యాయి. ఆ కారును.. ఔటర్‌రింగ్ రోడ్ నుంచి మధ్యాహ్నం గం.3:19ల ప్రాంతంలో ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత మూడు గంటల అనంతరం సాయంత్రం గం.6:30లకు అక్కడి నుంచి బయల్దేరిందని అధికార వర్గాలు తెలిపాయి. అనుమానిత ఆత్మాహుతి దళ సభ్యుడు ఒక్క నిమిషం కూడా ఆ కారును వదిలివెళ్లలేదని పేర్కొన్నాయి. దాడిలో ఉపయోగించిన కారు అనేకసార్లు చేతులు మారిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తొలుత ఆ కారును గురుగ్రామ్‌కు చెందిన సల్మాన్ అనే వ్యక్తి 2025 మార్చిలో ఓఖ్లాలోని దేవేందర్‌కు అమ్మాడు. ఆ తర్వాత దేవేందర్ దానిని అంబాలా వాసికి విక్రయించాడు. ఆ వ్యక్తి నుంచి అమిర్‌కు, ఆపై తారిఖ్, ఉమర్‌లకు చేతులు మారి పుల్వామాకు చేరింది. అక్కడ అమిర్, తారిఖ్, రశీద్‌ల మధ్య సంబంధాలు బయటపడ్డాయి. ఈ క్రమంలో అమిర్, తారిఖ్‌లను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు ఢిల్లీ పోలీసులు. ఫరీదాబాద్ నుంచి ఇటీవల అనేక మంది వైద్యులు అరెస్ట్ కాగా.. వారు ఉగ్రవాద దాడికి ప్లాన్ చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. వీరిలో అనంతనాగ్ ప్రభుత్వ వైద్య కళాశాల(జీఎంసీ) వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ ఒకడు. అతడు.. శ్రీనగర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రసంస్థకు మద్దతుగా పోస్టర్లు వేస్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీ ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ఈనెల 6న ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్‌లో ఓ ఆసుపత్రిలో అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేయగా.. ముజామ్మిల్ షకీల్ అనే మరో వైద్యుడికి ఇందులో సంబంధం ఉన్నట్టు తేలింది. అతణ్ని ఈనెల 10న అరెస్ట్ చేశారు. షకీల్‌ను అరెస్ట్ చేసిన మాడ్యూల్లోనే ఓ మహిళా వైద్యురాలు షహీన్ షాదిద్‌ను అదుపులోకి తీస్కున్నారు. ఆ సమయంలో ఆమె కారులోంచి ఒక ఏకే-47 రైఫిల్, లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేస్కున్నారు.

# ఎర్రకోట పేలుడుతో భద్రతా సంస్థల అప్రమత్తం



**రైల్వే, ఎయిర్‌పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం**

**క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు**

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బ్లాస్ట్ తర్వాత భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ఈ సంఘటన తర్వాత అన్ని సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు నిఘా పెంచారు. ప్రధాన రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ టెర్మినల్స్ వద్ద ఢిల్లీ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కేంద్ర భద్రతా సంస్థలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. అదనపు సిబ్బందిని మోహరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు. ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు అయిన న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ వద్ద అదనపు పోలీసు దళాలను మోహరించారు. ఏదైనా సంఘటన జరిగితే ఎదుర్కొనేందుకు భద్రతా సంస్థలన్నీ అప్రమత్తంగా ఉన్నాయి. కశ్మీర్ గేట్, సారాయ్ కాలే ఖాన్, ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్స్ వద్ద తనిఖీలను కఠినతరం చేశారు. పోలీసు బృందాలు నిరంతరం ప్రయాణికులను పర్యవేక్షిస్తూ వాహనాల తనిఖీని చేస్తున్నాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించడానికి బస్ టెర్మినల్స్ ఎంట్రీ, ఎగ్జిట్ల వద్ద బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్, హజ్రత్ నిజాముద్దీన్, సారాయ్ రోహిల్లాతో సహా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ తెలిపారు.

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, పీఆర్‌పీ అదనపు బృందాలను మోహరించినట్లు పేర్కొన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ఆవరణ, ప్రవేశ ద్వారాలపై తనిఖీ కార్యకలాపాలు కొనసాగుతు న్నాయన్నారు. మెటల్

డిటెక్టర్లు, బ్యాగేజ్ స్కానర్లతో సోదాలు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో ఏదైనా అలసత్వాన్ని సహించబోమని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. అయితే, రైల్వేస్టేషన్‌కు వెళ్తున్న సమయంలో వెంట గుర్తింపు కార్డును తీసుకెళ్లాలని.. లేకపోతే ఇబ్బందులు పడే

# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

**పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం**

**ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు**

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్ధాం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

**విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర**

**భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు**



హైదరాబాద్: అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓ::ఃూ పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి,

ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మొయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

**ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి**

**సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు**

న్యూఢిల్లీ: ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో

ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎర్రకోటకు అతి సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్‌వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే-47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్

సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమిర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మిర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం

# మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్.. ఈ కారుపై రూ.1.50 లక్షల డిస్కౌంట్..

మీరు కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? మీకో మంచి డీల్ అందుబాటులో ఉంది. మారుతీ సుజుకీ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. ఈ కారుపై ఏకంగా రూ.1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. అయితే ఈ ఆఫర్ ఈ నెలాఖరు వరకే అందుబాటులో ఉంటుంది. ఆఫర్ వివరాలు తెలుసుకుందాం. మన దేశంలో మారుతీ సుజుకీ కార్లకు మంచి డిమాండ్ ఉంటుంది. వివిధ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొచ్చింది. అలాగే భారీ అంచనాలతో 2023 లో భారత్‌లో మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీని లాంఛ్ చేసింది కంపెనీ. మహీంద్రా కంపెనీ వంటి ప్రముఖ ఎస్‌యూవీలకు గట్టి పోటీ ఇచ్చేందుకు ఈ కారును తీసుకొచ్చింది. అయితే ఆశించినంత స్పందన రాలేదు. దీంతో కస్టమర్లను తమవైపునకు తిప్పుకుని భారత్‌లో విక్రయాలు పెంచుకునేందుకు భారీ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించింది. ఏకంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ఐదు డోర్లతో అందుబాటులో ఉంది. ప్రస్తుతం మారుతీ సుజుకీ నెక్సా ప్రీమియం రిటైల్ నెట్ వర్క్ ద్వారా ఈ జిమ్నీ ఎస్‌యూవీ సేల్స్ నిర్వహిస్తోంది కంపెనీ. ఇన్వెంటరీని క్లియర్ చేసే ప్రయత్నంలో భాగంగా 2023లో తీసుకొచ్చిన మోడళ్లను 2024 మోడళ్ల కంటే ఎక్కువ డిస్కౌంట్లు అందిస్తోంది. జిమ్నీ 2024 మోడల్ పై రూ. 50 వేల క్యాష్ డిస్కౌంట్ ఇస్తోంది. అలాగే మరో రూ. 3 వేలు



కార్పొరేట్ డిస్కౌంట్ పొందవచ్చు. అలాగే 2023 లో తయారైన జిమ్నీ మోడళ్లపై గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు డిస్కౌంట్ పొందవచ్చు. అయితే, వేరియంట్, ప్రాంతం, స్టాక్ లభ్యతను బట్టి ఈ ఆఫర్లలో తేడాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి. జెటా, ఆల్ఫా అనే రెండు వేరియంట్లలో లభించే మారుతీ సుజుకీ జిమ్నీ ఎస్‌యూవీ ధర రూ. 12. 74 (ఎక్స్ షోరూమ్ ధర) నుంచి మొదలవుతోంది. రూ. 14. 79 లక్షల వరకు ఉంది. ఇండియాలో ఉత్పత్తి అవుతోన్న ఈ కారు దక్షిణాఫ్రికా, ఇండోనేషియా వంటి దేశాలకు ఎగుమతి చేస్తోంది. మారుతీ సుజుకీ జిమ్నీ 1. 5 లీటర్ నేచురల్ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తోంది. ఇందులో 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ ఉంటుంది. 4 స్పీడ్ టార్క్ కన్వర్టర్ యూనిట్ ట్రాన్స్ మిషన్ తో లభిస్తోది. ఇంజిన్ గరిష్ఠంగా 103 బీహెచ్‌పీ పవర్, 134 ఎన్‌ఎమ్ గరిష్ఠ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. లైఫ్ స్టైల్ ఎస్ యూవీ సెగ్మెంట్ లో మహీంద్రా థార్ వంటి వాటితో ఈ మారుతి సుజుకీ జిమ్నీ ఎస్ యూవీ పోటీ పడుతోంది. మహీంద్రా థార్ ప్రస్తుతం 3 డోర్ వేరియంట్ లో అందుబాటులో ఉంది. ఐదు-డోర్ల వేరియంట్ త్వరలో మార్కెట్లోకి రానుంది. జిమ్నీని విడుదల చేసినప్పటి నుంచి మారుతి సుజుకీ ఈ ఎస్‌యూవీ ధరల వ్యూహంపై విమర్శలను ఎదుర్కొంది. రిటైల్ సేల్స్ ను పెంచుకునే ప్రయత్నంలో మారుతి సుజుకీ జిమ్నీ మోడల్ లో థండర్ ఎడిషన్ ను కూడా విడుదల చేసింది.

# గోవాలో అదిరిపోయే ఫెసిలిటీలతో..!



వర్క్ ఫ్రమ్ హోమ్ తెలుసు.. వర్క్ ఫ్రమ్ ఆఫీస్ తెలుసు.. మరి వర్కేషన్ గురించి మీకు తెలుసా? వర్క్ ప్లస్ వెకేషన్. అంటే వెకేషన్‌కు వెళ్లి అక్కడే ఎంజాయ్ చేస్తూ వర్క్ చేయడం అన్నమాట. కరోనా పుణ్యమా అని ఈ కాన్సెప్ట్‌కు డిమాండ్ ఎక్కువైంది. టూరిజం సంస్థలు ఇప్పుడు ఉద్యోగులు, ట్రావెలర్స్‌కు అన్ని వసతులు కల్పిస్తూ వర్కేషన్ ప్లాన్ చేస్తున్నాయి. ఇప్పుడు గోవా కూడా బెస్ట్ వర్కేషన్ స్పాట్‌గా మారనుంది. కొవిడ్ సమయంలో ఎక్కువ కేసులు పెరగడం.. ఆంక్షలు ఎక్కువ ఉన్న నేపథ్యంలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు డిమాండ్ పెరిగిన సంగతి తెలిసిందే. అయితే అదే సమయంలో చాలా మంది ఉద్యోగులు.. కొత్తగా వర్కేషన్ కాన్సెప్ట్‌కు తెరతీశారు. దూరంగా వెకేషన్‌కు వెళ్లి వర్క్ చేయడాన్ని వర్కేషన్ అని పిలుస్తున్నారు. వర్క్ అండ్ వెకేషన్.. రెండూ కలిపి వర్కేషన్ అన్నమాట. ఇక ఉద్యోగుల్లో ఒత్తిడి తగ్గించి.. ఉత్సాహాన్ని మరింత పెంచే ఈ కాన్సెప్ట్‌కు కొంత కాలంగా డిమాండ్ పెరిగిందని చెప్పొచ్చు. దీంతో మరింత పాపులర్ కాగా.. వర్కేషన్స్ కోసం పలు టూరిజం సంస్థలు కావాల్సినటువంటి అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. మంచి ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. వర్కేషన్ అంటే ఎక్కడో దూరంగా ఉన్నటువంటి మంచి మంచి ప్రాంతాల్లో ప్రకృతిని ఆస్వాదిస్తూ పని చేయొచ్చు. హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, కేరళ, గోవాల్లోని బెస్ట్ స్పాట్స్‌కు వెళ్లి కూడా చేయొచ్చు. ఇక ఇప్పుడు వర్కేషన్ కాన్సెప్ట్‌కు మరింత ప్రచారం కల్పించే దిశగా గోవా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

గోవాకు వచ్చే సందర్శకుల కోసం వారు పని చేసుకునే విధంగా కో- వర్కింగ్ స్పేస్‌లు ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు అక్కడి పర్యటక శాఖ ప్రకటించింది. ఇందుకోసం మోర్జిమ్, ఆశ్విమ్ బీచ్‌ల్లోనూ వసతులు కల్పించనున్నట్లు తెలిపింది. ఇలా వర్కేషన్‌కు ప్రోత్సహిస్తే దానికి అనుగుణంగానే రాష్ట్ర పర్యటకానికి కూడా ఊతమందించినట్లు అవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు టూరిజం కార్యదర్శి సంజీవ్ అహుజా. ముఖ్యంగా విదేశాల నుంచి టూరిస్టులు ఎక్కువగా వచ్చి ఇక్కడ వర్కేషన్ చేస్తారని అనుకుంటున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఇలా గోవా బీచ్‌లకు వచ్చి వాటిని ఎంజాయ్ చేస్తూ.. పని చేసుకునేందుకు వీలుగా కొత్తగా నోమడ్ వీసాల్ని (సంచార వీసా) జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు అహుజా చెప్పారు. ఆయా బీచ్‌ల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని.. ఇప్పటికే ఆ పనులు వేగవంతం చేసినట్లు స్పష్టం చేశారు. వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హోం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హోం సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు. మెడికల్, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు, ఫ్రెష్ అండ్ హెల్దీ ఫుడ్ వంటివి వర్కేషన్‌లో ఉంటాయి. గోవా సహా ఉత్తరాఖండ్‌లోని ముస్సోరి, డెహ్రాడూన్, నైనిటాల్ వంటి ప్రాంతాలు.. హిమాచల్ ప్రదేశ్‌లోని బిర్.. మేఘాలయ షిల్లాంగ్.. కేరళలోని వర్కాలా బీచ్ వంటివన్నీ వర్కేషన్ కోసం ఫేవరేట్ స్పాట్లుగా ఉన్నాయి.

**వర్కేషన్ కోసం వచ్చేవారి కోసం నోమడ్ వీసాల్ని అందించే దిశగా కృషి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర హోం శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు చెప్పారు. వర్కేషన్ కోసం ఇప్పటికే పెద్దవాళ్ల వర్క్ ఫ్రం హోం సహా వారి పిల్లల ఆన్‌లైన్ క్లాసులకు ఇబ్బందుల్లేకుండా.. హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ, గ్యాడ్జెట్స్, పవర్ ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాయి కొన్ని టూరిజం కంపెనీలు.**

# రైల్వే నుంచి రూ.957 కోట్ల ఆర్డర్.. ఏడాదిలో లక్షకు రూ.4 లక్షలు!




రైల్వే శాఖ నుంచి రూ.957 కోట్ల కొత్త ఆర్డర్ అందుకున్నట్లు వెల్లడించిన క్రమంలో ఈ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. ఒక్కరోజే దాదాపు 10 శాతం మేర పెరిగి సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. అలాగే ఏడాదిలోనే లక్షను రూ.4 లక్షలు చేసింది. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. షేర్లు గురువారం నాటి ట్రేడింగ్‌లో అదరగొట్టాయి. రైల్వే శాఖ నుంచి రూ.956.8 కోట్లు విలువైన కొత్త ఆర్డర్ అందుకున్నట్లు కంపెనీ ప్రకటించిన క్రమంలో ఈ స్టాక్ దూసుకెళ్లింది. గురువారం నాటి ట్రేడింగ్ ఇంట్రా డేలో చూసుకుంటే ఈ స్టాక్ ధర ఒక దశలో 9.5 శాతం మేర పెరిగి రూ. 398 స్థాయిని తాకింది.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ స్థాయి కూడా ఇదే కావడం గమనార్హం. అయితే, మార్కెట్ ముగిసే సమయానికి లాభాల స్వీకరణతో కాస్త తగ్గి రూ.370 వద్ద స్థిరపడింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.14,930 కోట్లుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్ఠ ధర రూ. 368గా ఉంది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం.. జుపిటర్ వ్యాగన్ లిమిటెడ్ కంపెనీ రైల్వే శాఖకు 2,237 వ్యాగన్‌లు తయారు చేసి సరఫరా చేసేందుకు డీల్ కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 956.87 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది.

ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు

**జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ రైల్వే వ్యాగన్లు, ప్యాసింజర్ కోచ్‌లు, వ్యాగన్ విడి భాగాలు, కాస్టింగ్‌లు తయారు చేస్తుంది. ఈ కంపెనీ రెవెన్యూ ఈ ఆర్థిక ఏడాది క్యూ3లో 39 శాతం పెరిగి రూ. 644 కోట్ల నుంచి రూ. 896 కోట్లకు పెరిగింది. నికర లాభం 80 శాతం పెరిగి రూ. 83 కోట్లకు చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06, 595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూష నల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి.**

చేరింది. సంస్థాగత కొనుగోలుదారులకు 1,28,06,595 కొత్త ఈక్విటీ షేర్లను జారీ చేసింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా రూ. 403 కోట్లను సమీకరించింది. జూపిటర్ వ్యాగన్స్ లిమిటెడ్ షేర్లు ఈ సంవత్సరం ఇప్పటి వరకు 20 శాతం లాభాన్ని అందించాయి. గత ఏడాది కాలంలో చూసుకుంటే 272 శాతం మేర పెరిగి ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. గత ఏడాది క్రితం రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే.. ఇప్పుడు వాటి వులువ రూ. 3.72 లక్షలు అవుతుంది. అలాగే గత ఐదేళ్లలో చూసుకుంటే దాదాపు 600 శాతం రిటర్నులు ఇచ్చింది.

అంటే 5 ఏళ్ల క్రితం రూ.1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు వాటి విలువ రూ. 7 లక్షలు అవుతుంది. మరోవైపు.. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్ తో కూడుకుని ఉంటాయి. పెట్టుబడి పెట్టే ముందు అన్ని తెలుసుకుని, నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు

ఉక్రెయిన్‌తో గత రెండేళ్లుగా దండయాత్ర సాగిస్తోన్న రష్యాపై అంతర్జాతీయ సమాజం ఆంక్షలు విధించింది. అయినా సరే పుతిన్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆంక్షలను బేఖాతరు చేస్తూ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా రాజధాని మాస్కో నగరంలో ఉగ్రదాడులకు ప్లాన్ చేసినట్టు అమెరికా నిఘా వర్గాలు పసిగట్టాయి. దీంతో అక్కడ తమ పౌరుల భద్రత కోసం అడ్వైజరీ జారీచేసింది. వచ్చే రెండు రోజుల్లో భారీ పేలుళ్ల జరుగుతాయని అంచనా వేసింది.




రష్యాలోని తమ పౌరులకు అమెరికా హెచ్చరికలు చేసింది. మాస్కోలోని రద్దీ ప్రాంతాలు, జన సమూహాలకు దూరంగా ఉండాలని, తీవ్రవాదులు దాడికి ప్లాన్ చేశారని రష్యాలోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరించింది. తక్షణమే రష్యాను విడిచిపెట్టాలని పదేపదే కోరిన రాయబార కార్యాలయం.. ముప్పు స్వభావం గురించి పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. అయితే, గుమిగూడి ఉండొద్దని, చుట్టూ పరిసరాల గురించి గమనించాలని సూచించింది.

మాస్కోలో జనసమూహాలు,కచేరీలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తీవ్రవాదులు కుట్రలు చేశారన్న నివేదికలను పర్యవేక్షిస్తోంది.. రాబోయే 48 గంటల్లో పెద్ద సమావేశాలకు దూరంగా ఉండాలని అమెరికా పౌరులకు సూచిస్తున్నాం' అని రాయబార కార్యాలయం తన వెబ్‌సైట్‌లోని పేర్కొంది. ఉక్రెయిన్‌పై దండయాత్ర.. 1962 క్యూబా సంక్షోభం తర్వాత పశ్చిమ దేశాలతో రష్యా సంబంధాలలో లోతైన సంక్షోభాన్ని రేకెత్తించింది. ఉక్రెయిన్‌కు సాయంగా పశ్చిమ దేశాలు తమ సైనికులను పంపితే అణు యుద్ధాన్ని ఎదుర్కొక తప్పదని పుతిన్ హెచ్చరించారు. అమెరికాతో సంబంధాలు ఎన్నడూ లేనంత అధ్వాన్నంగా ఉన్నట్టు మాస్కో పేర్కొంది. ఉక్రెయిన్‌కు ఆర్థిక, ఆయుధాలు, తెలివితేటలతో మద్దతు ఇవ్వడం ద్వారా అమెరికా రష్యాకు వ్యతిరేకంగా పోరాడుతోందని మండిపడింది.

# ప్రాణాలు తీస్తున్న ప్యారెట్ ఫీవర్.. లక్షణాలు ఏంటంటే?

ఇప్పుడు ఈ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. యూరప్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ పేరు చెబితేనే అక్కడివారు గజగజ వణికిపోతున్నారు. ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా ఇప్పటివరకు యూరప్ దేశాల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకీ అసలు ఈ ప్యారెట్ ఫీవర్ అంటే ఏంటి. దాని లక్షణాలు ఎలా ఉంటాయి. అది ఎలా వ్యాప్తి చెందుతుంది అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. కరోనా మహమ్మారి కొన్నేళ్లుగా ప్రపంచాన్ని గడగడలాడిస్తోంది. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈ కొవిడ్ వైరస్ ధాటికి అతలాకుతలం అయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో వ్యాధి భయభ్రాంతులకు గురి చేస్తోంది. ప్యారెట్ ఫీవర్ అనే వ్యాధి ప్రస్తుతం యూరప్ దేశాలకు చుక్కలు చూపిస్తోంది. బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ వల్ల వ్యాప్తి చెందే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా యూరప్ దేశాల్లో ఇప్పటివరకు మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య కూడా భారీగా పెరుగుతుండటంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపాటుకు గురవుతున్నాయి. ఐరోపా దేశాలైన ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్వీడన్, నెదర్లాండ్స్ దేశాల్లో ఈ ప్యారెట్ ఫీవర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ-డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాధి వ్యాప్తిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది. క్లామిడియా పిట్టాసి అనే బ్యాక్టీరియా వల్ల పిట్టకోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ పిట్టకోసిస్ వ్యాధినే ప్యారెట్ ఫీవర్‌గా పిలుస్తున్నారు. పౌల్ట్రీ, అడవి, పెంపుడు పక్షుల వల్ల ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి చెందుతుంది. ఇన్‌ఫెక్షన్ సోకిన పక్షుల్లో వ్యాధి లక్షణాలు కనిపించకపోయినప్పటికీ ఈ ప్యారెట్ ఫీవర్ సంక్రమించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ వ్యాప్తి యూరోపియన్ దేశాల్లోనే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. గత 5 ఏళ్లుగా యూరప్ దేశాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదైనట్లు ఆయా దేశాల్లో లెక్కలు చెబుతున్నాయి. కానీ ఈ కేసుల కంటే నిజానికి ఈ సంఖ్య మరింత



ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలోనే అమెరికా వ్యాధి నియంత్రణ, నిర్మూలన కేంద్రం రంగంలోకి దిగింది. ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన పక్షులు స్రవించే వ్యర్థాలతోపాటు వాటి నుంచి వచ్చే ధూళి కణాలను పీల్చడం వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా పక్షులు కరవడం వల్ల కూడా నేరుగా మానవులకు ఈ ప్యారెట్ ఫీవర్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆ ప్యారెట్ ఫీవర్ సోకిన జంతువులను తినడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఇక మనుషులకు సోకిన తర్వాత ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందడం సాధ్యమే అయిన ప్పటికీ.. ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖ లాలు లేవని పలు అధ్యయ నాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ సోకిన వారికి వ్యాధి లక్షణాలు సాధారణం గానే కనిపిస్తాయి. అయితే 5 రోజుల నుంచి 14 రోజుల తర్వాతే ఈ లక్షణాలు బయటికి వస్తాయి. తల, కండ రాల నొప్పి, పొడి దగ్గు, జ్వరం, చలిగా ఉండ టం వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్లు వెల్లడించారు. ఇక ఈ ప్యారెట్ ఫీవర్ చికిత్సలో యాంటీ బయాటిక్స్ సమర్థవంతంగా పనిచేస్తా యని గుర్తించారు. అయితే ఈ ప్యారెట్ ఫీవర్ కారణంగా మరణించడం చాలా అరుదు అని చెబుతున్న ప్పటికీ.. ఇప్పటివరకు ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# మోదీ మహిళా దినోత్సవ కానుక


దేశీయ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ సహ-వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తికి మరో అరుదైన అవకాశం దక్కింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్‌గా.. రచయిత గా తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకున్నారు సుధా మూర్తి. తాజాగా, పెద్దల సభకు ఆమెను నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా తెలియజేశారు. తన కుమార్తె అక్షతామూర్తి మూడు నెలల పాపగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల వద్ద ఉంచాల్సి వచ్చింది. ఇన్ఫోసిస్ మాజీ ఛైర్మన్, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభకు నామినేట్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. సుధామూర్తి నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్టు




తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్య మం ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రధాని తెలియజేశారు. సుధామూర్తిపై ఈ సంద ర్భంగా ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవ, విద్యలో ఆమె చేసిన సేవలను మోదీ కొనియాడారు. 'సుధామూర్తిని రాజ్యసభకు రాష్ట్రపతి నామినేట్ చేశారనే వార్త చెప్పడానికి సంతోషిస్తున్నాను.. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనది.. స్ఫూర్తిదాయకం. ఆమె రాజ్యసభలో ఉండటం మన 'నారీ శక్తికి శక్తివంతమైన నిదర్శనం.. . దేశ సమర్థతని, మహిళల శక్తిని పెంచాలన్న మా లక్ష్యానికి ఇదో గొప్ప ఉదాహరణ' అని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇక, ఇన్ఫోసిస్ ఎదుగుదలలో సుధామూర్తి శ్రమ ఎంతగానో ఉంది. ఆ సంస్థకు ఛైర్మన్ హోదాలోనూ పనిచేశారు. ప్రస్తుతం 83.92 బిలియన్ డాలర్ల విలువ కలిగిన స్థాయికి చేరిన ఇన్ఫోసిస్ ప్రారంభంలో చాలా సవాళ్ళను ఎదుర్కొన్నట్లు, దాని కోసం అనేక త్యాగాలను చేయాల్సి వచ్చినట్లు సుధామూర్తి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కుమార్తె అక్షతా మూర్తిని మూడు నెలల చంటిబిడ్డను తమ తల్లిందండ్రుల దగ్గర వదిలిపెట్టాల్సి వచ్చిందని వెల్లడించారు. ఒక కంపెనీ స్థాపించినప్పుడు.. ఎదురయ్యే కష్టమైన ఎన్నో సవాళ్ళను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని సుధామూర్తి చెప్పారు. పిల్లల పెంపకం విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఒక సందర్భంలో సూచించారు. 'ఎవరి కలలు వారివే. తల్లిదండ్రులు తమ కలలను పిల్లల మీద రుద్దకూడదు. పిల్లలు ప్రతి ఒక్కరికీ తమకంటూ కొన్ని ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు ఉంటాయి. వాటిని తల్లిదండ్రులు గౌరవించాలి.. వ్యక్తి గౌరవాన్ని, వ్యక్తిత్వాన్ని గుర్తించడానికి డబ్బు ప్రామాణికం కాదు. క్లాసులోని పిల్లల్లో కొందరు ఎక్కువ డబ్బు ఉన్న ఇంటి వాళ్లు ఉంటారు. కొందరు తక్కువ డబ్బు ఉన్న వాళ్లు ఉంటారు. అందరితో ఒకేరకంగా స్నేహంగా మెలగాలని పిల్లలకు నేర్పించాలి' అని చెబుతారు సుధామూర్తి.

# విమానం గాల్లో ఉండగా ఊడిపోయిన టైరు..

అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం కొద్దిసేపటికే దాని టైరు ఊడిపడిపోయింది. ఈ సమయంలో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం అమెరికాలోని జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విమానం గాల్లో ఉండగా.. దాని టైరు ఊడిపడింది. పైలట్ చాకచక్యంగా వ్యవహరించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. అమెరికాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానం బోయింగ్ 777-200 శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఉదయం ఈ విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనుక వైపున ల్యాండింగ్ గేర్‌లోని టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడటంతో వాహనం ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి




గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గమనించిన పైలట్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించారు. లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయ్యిందని.. ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి చేర్చినట్టు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయానికి విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ డిజైన్ చేశారు. తాజా ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ అధికార ప్రతినిధి డౌగ్ యాకేల్ మాట్లాడుతూ.. 'విమానం బయలుదేరిన కొద్దిసేపటికే ఎడమ వైపు మెయిన్ ల్యాండింగ్ గేర్ వద్ద ఉన్న ఆరు టైర్లలో ఒకటి విడిపోయి, పార్కింగ్ స్థలంలో కారుపై పడింది... దాని వెనుక కిటికీ పగలడం వంటి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.. ఆపై సమీపంలోని కంచెను తాకింది.. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు' అని తెలిపారు.

# బరువు తగ్గడమే కాదు గుండెకు కూడా మంచిదే..!

బొబ్బర్లు.. వీటిని కొన్ని ప్రాంతాల్లో అలసంద గింజలని కూడా పిలుస్తుంటారు. బొబ్బర్లతో వడలు, పునుగులు, దోశలు ఇలా రకరకాల వంటలు తయారు చేసుకోవచ్చు. బొబ్బర్లు రుచిగా ఉండటమే కాదు.. పోషకాలు అధికంగా ఉంటాయి. బొబ్బర్లలో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ ఫోలిక్ యాసిడ్, రాగి, ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, సోడియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. బొబ్బర్ల మన డైట్‌లో తరచూ తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

**బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమి కంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్ టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధు లను దరిచేరకుండా రక్షిస్తుంది.**

చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.. బొబ్బర్లు తరచు మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో కరిగే డైటరీ ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం ప్లాస్మాలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బొబ్బర్లలోని ఫైటోస్టెరాల్స్ అనే స్టెరాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. బొబ్బర్లు మన ఆహారంలో చేర్చుకుంటే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ ముప్పు తగ్గుతుంది. బొబ్బర్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు.. లిపిడ్ ప్రొఫైల్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అనేక పరిశోధనలు నిరూపించాయి.



షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.. బొబ్బర్లలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్ వారి డైట్ తరచూ బొబర్లు చేర్చుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, డయాబెటిస్ మెల్లిటస్ ముప్పును తగ్గించడానికి సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. బొబ్బర్లలో కొవ్వు, క్యాలరీలు తక్కకువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడ తాయి. వీటిలో సోడియం కంటెంట కూడా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ కంటెంట్ సున్నా ఉంటుంది. ఇవన్నీ బరువు తగ్గిగంచడానికి , బరువును కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి.



గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. బొబ్బర్లలోని ఫ్లేవనాయిడ్లు, మెగ్నీషియం, పొటాషియం గుండె కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి ఇన్ఫ్లమేటరీ మార్కర్లను తగ్గిస్తుంది. బొబ్బర్లలో డైటరీ ఫైబర్, ప్రొటీన్ సమృద్ధిగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, రక్తపోటు స్థాయిలను కంట్రోల్‌లు ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో చాప్లీలో ఫైటోస్టెరాల్ సమ్మేళనాలు కూడా ఉంటాయి, ఇవి శరీరంలో లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి. ఈ అనారోగ్యాలకు చెక్ పెడుతుంది.. బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమికంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్‌టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను దరిచేరకుండా రక్షిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. . బొబ్బర్లలోని అధిక ప్రొటీన్ కంటెంట్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుం ది. చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, సి చర్మ కణాలను రక్షిస్తాయి. తద్వారా మృదువైన, ఆరోగ్యకరమైన చర్మం పొందవచ్చు.

# గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా..

గుడ్లలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. పిల్లలు, పెద్దలు ఎక్కువగా తింటారు. కాబట్టి, ఎక్కువగా తీసుకొస్తారు. అయితే, వీటిని ఎక్కువ రోజులు అలానే తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఫ్రిజ్‌లో.. సాల్మెనెల్లా బ్యాక్టీరియా గుడ్ల షెల్, లోపల ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పెరుగుదల గది ఉష్ణోగ్రత కంటే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో పెడితే బ్యాక్టీరియా గుడ్డుపైనే కాకుండా మిగతా పదార్థాలపై కూడా వ్యాపిస్తుంది. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో పెట్టొద్దు. గుడ్డు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిని ఎక్కువగా కదపడకూ డదు. వెడల్పుగా ఉండే భాగాన్ని పై భాగానికి కొంచెం వెడల్పుగా ఉండే భాగాన్ని కింద భాగాన్ని ఉంచాలి. దీని వల్ల ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి.



మనం జనరల్‌గా వంటకి రిఫైండ్ ఆయిల్ వాడతారు. ఈ ఆయిల్‌తో రెండు వారాల పాటు గుడ్డు పాడవ్వకుండా చేయొచ్చు. గుడ్డు పెంకుపై కొద్దిగా వంట నూనె వేయండి. గుడ్లు కనీసం 10 నుండి 12 రోజుల వరకూ తాజాగా ఉంటాయి.



టిష్యూ పేపర్స్.. గుడ్డు ఎక్కువ రోజులు చెడిపోకుండా ఉండాలంటే ఒక్కో గుడ్డుని టిష్యూ పేపర్స్‌తో చుట్టి స్టోర్ చేయండి. దీని వల్ల ఈ గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ఇలాంటి కొన్ని టిప్స్ పాటిస్తే గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కాబట్టి, చక్కగా వీటిని ఫాలో అయి గుడ్లని ఎక్కువరోజులు తాజాగా ఉంచుకోవచ్చు.

# నీళ్లు తాగకూడదు..!






ఏదైనా ఆహారం తినేప్పుడు.. నీళ్లు తాగడం సహజం. అయితే, కొన్ని ఆహారపదార్థాలు తినేప్పుడు.. నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. చాలా ఆహార పదార్థాలతో నీరు తీసుకోవడం సురక్షితం కాదని అంటున్నారు, వీటి కారణంగా అజీర్ణం, అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అంటున్నారు. నీటితో కలిపి తీసుకోకూడని ఆహారం పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండులో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. అరటిపండు తినేప్పుడు నీళ్లు ఎక్కువగా తాగితే.. కడుపులోని గ్యాస్ట్రిక్ జ్యూస్‌లు కరిగిపోతాయి. దీని కారణంగా జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. అరటిపండ్లు తినేప్పుడు నీళ్లు తాగొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

కమల, ద్రాక్షపండ్లు, బత్తాయి, నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినేప్పుడు నీళ్లు తాగితే.. కడుపు అసౌకర్యంగా ఉంటుంది, కడుపు పూర్తిగా నిండిన అనుభూతి ఉంటుంది. వాటిని మితంగా తీసుకోవడం, అవి తిన్న తర్వాత గ్యాప్ ఇచ్చి నీళ్లు తాగడం మంచిది.

పెరుగులో ప్రొబయోటిక్స్ మెండుగా ఉంటాయి. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే.. ఈ ప్రొబయోటిక్స్ ఎఫెక్ట్ తగ్గుతుంది.

మసాలా ఆహారం, స్పైసీ ఫుడ్స్‌తో నీళ్లు ఎక్కువగా తాగితే.. అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నీరు వేడిని వ్యాపింపజేస్తుంది, మంటను మరింత తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్స్ తిన్నప్పుడు నోరు చల్లబరచడానికి పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు మంచి ఎంపిక. రైస్‌తో పాటు నీళ్లు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రి యకు అవసరమైన యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. అన్నం తినేప్పుడు నీరు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా..

టీ తాగడం చాలా మందికి ఇష్టం. కానీ, ఎక్కువగా తాగడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా తాగడం అంత మంచిది కాదు. దీని వల్ల ఏయే సమస్యలు వస్తాయో పూర్తి వివరాలు తెలుసుకోండి. ఆఫీసులో టీ తాగడం వల్ల శరీరానికి, మనసుకి రీఫ్రెష్‌గా ఉంటుంది. ముఖ్యంగా జాబ్ చేసేవారు రోజుకి రెండు సార్ల కంటే ఎక్కువసార్లు తాగుతారు. బాడీ రిఫ్రెష్ అవ్వడానికి అప్పడ ప్పుడు తాగడం మంచిది కాదు. అదే టీ తాగేటప్పుడు విషయాలను గుర్తుపెట్టుకోవాలి.




ప్లాస్టిక్ కప్స్.. చాలా ఆఫీసుల్లో ఎంప్లాయిస్ టీలు ప్లాస్టిక్ కప్పులో తాగుతారు. అయితే, ఇది అస్సలు మంచిది కాదు. వీటి బదులు సిరామిక్ కప్స్‌లో తాగడం, టంబ్లర్ వాడడం మంచిది. ప్లాస్టిక్ కప్పుల నుండి టీ తాగడం వల్ల పేగుల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు చేరతాయి. ముఖ్యంగా రోజుకి రెండు, మూడు సార్లు టీ తాగే వ్యక్తులకి ఇవి తాగిన ప్రతిసారి లోపలికి ప్రవేశించి హాని చేస్తాయి. ఇవి క్యాన్సర్‌కి కారణవుతాయి. ఇది ఇలానే కొనసాగితే మీ ఎండోక్రైన్ వ్యవస్థ దెబ్బతిని, పునరుత్పత్తి వ్యవస్థపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. దీనిని బట్టి వంధ్యత్వ సమస్యలు కూడా వస్తాయి.



భోజన సమయంలో.. ఆఫీసులో టీ తాగడం వల్ల చాలా మందికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. బాగా అలసిపో యినప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. మధ్యాహ్న భోజనానికి గంట ముందు, గంట తర్వాత టీ తీసుకోకపోవడమే మంచిది. టెంపరేచర్.. మీరు ఆఫీస్‌లో ఏసీ రూమ్‌లో కూర్చుని ఉంటారు. ఆ టైమ్‌లో గోరువెచ్చని టీ తాగడం మంచిది. అయితే, ఆఫీస్ బయట వాతావరణాన్ని గమనించాలి. దీని గురించి చెప్పాలంటే, బయట వేడిగా ఉన్న సమయాల్లో ఎక్కువగా టీ తాగడం మానుకోవాలి. పంచదార.. మీరు ఆఫీసులో ఎన్నిసార్లు టీ తాగుతున్నారో మాత్రమే మీరు ట్రాక్ చేస్తారు. కానీ, మీరు చక్కెరని కలిపిన ప్రతిసారి అది మీ రోజువారీ కేలరీలని పెంచుతుంది. రోజుకి సగటున తీసు కునే కేలరీలను 2000 అయితే, మీరు ఆఫీసులో రోజుకి రెండు, మూడు కప్పుల టీ తాగిన ప్రతి సారీ కనీసం ఓ చెంచా చక్కెర కలిపినా, ఆ చక్కెర మాత్రమే మీ శరీరానికి 300 కంటే ఎక్కువ కేలరీలను అందిస్తుంది. ఇది ఊబకాయం, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియ వంటి పనితీరుపై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆఫీసులో పనిచేసినప్పుడు కొన్నిసార్లు అలసటగా అనిపించినప్పుడు కప్పు టీ తాగుతారు. అయితే, రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా టీ తాగితే నిద్రసమస్యలు రావడం పక్కా. టీలోని కెఫిన్ మనకు రీఫ్రెష్‌మెంట్ ఇచ్చినప్పటికీ రెండు కప్పులకి మించి తాగొద్దని చెబుతున్నారు నిపుణులు.

# ముఖంపై ముడతలు తగ్గుతాయి..





వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు వస్తాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ముడతలు తగ్గుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకోండి.అందాన్ని పెంచడంలో ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా ముడతల్ని తగ్గించడంలో కూడా ఇంటి చిట్కాలను వాడొచ్చు. ఇందుకోసం కోడిగుడ్డు తెల్లసొన కూడా హెల్ప్ చేస్తుంది. తెల్లసొన వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గుతాయి. ఇది చర్మ రంధ్రాల్లోకి చొచ్చుకుపోయి చర్మ రంధ్రాలను క్లీన్ చేస్తుంది. మరి ఈ ఎగ్ మాస్క్ ఎలా ప్రిపేర్ చేయాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. ముడతలు రావడానికి కారణాలు.. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ముడతలు పెరుగుతా యి. స్కిన్ కేర్ లేకపోవడం, హై కెమికల్స్ క్రీమ్స్ వాడడం, పోషకాహార లోపం, హైడ్రేషన్ తగ్గడం వల్లే చిన్న వయసులో ముడతలు వస్తాయి. వీటికి ఇంటి చిట్కాలతో చెక్ పెట్టొచ్చు. ఎగ్ వైట్, కాఫీ మాస్క్.. కావాల్సిన పదార్థాలు... 1 కోడిగుడ్డు తెల్లసొన, కాఫీ పొడి -1 చెంచా, టమాట రసం 2 చెంచాలు, తయారీ విధానం.. ముందుగా గుడ్డు తెల్లసొన బీట్ చేయండి. అందులోనే టమాట రసం, కాఫీ పొడి వేసి బాగా కలపండి. ముందుగా ఫేస్‌ని క్లీన్ చేసి ఓ టవల్‌ని వేడి నీటిలో ముంచి బాగా పిండాలి. టవల్ వేడిగా ఉన్నప్పుడే ముఖంపై పెట్టండి. దీంతో చర్మ రంధ్రాలు ఓపెన్ అవుతాయి. ఇప్పుడు గుడ్డులోని తెల్లసొనని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. బెనిఫిట్స్.. వారానికి రెండు సార్లు ఈ ఫేస్ మాస్క్ వాడితో చర్మ మలినాలు తొలగిపోయి మృత చర్మ కణాలు తొలగిపోతాయి. చర్మంపై ముడతలు, ఫైన్‌లైన్లని తగ్గిస్తాయి. ఇది క్లియర్ స్కిన్‌ని అందించి మంచి యాయిశ్చరై జింగ్ లక్షణాలను అంది చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.






# వాడుతున్న తేనె మంచిదేనా..?

తేనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలుసు. దీనిలో మెండుగా ఉండే.. ఔషధగుణాలు అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. తేనెలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె, నిమ్మరసం నీళ్లు తాగడం వల్ల పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. తక్షణ శక్తి లభిస్తుంది. రోగనిరోధకతా పెరుగుతుంది. అయితే, మార్కెట్లో కల్తీ తేనె దందా ఎక్కువైంది. చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల నుంచి సుగర్ సిరప్ తయారు చేసి తేనెలో మిక్స్ చేస్తున్నారు. అడవి తేనె అని చెప్పుకూంటూ రోడ్ల పక్కన అమ్మేవారూ.. తేనె పేరిట బెల్లం పాకాన్ని పిండి ఇస్తున్నారు. అయితే, కల్తీ తేనె ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ తేనెను ఇంట్లోనే ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో చూద్దాం. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి.. వాటర్ డిసోల్యూషన్ టెస్ట్ సహాయపడుతుంది. ఈ టెస్ట్ చేయడానికి, ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేయండి. ఆ తేనె స్వచ్ఛమైనదైతే.. అది నీటిలో సులభంగా కరగదు.. గ్లాసు అడుగున స్థిరపడుతుంది. ఒకవేళ మీ తేనె నీటిలో సులభంగా కరిగిపోతే.. అది కల్తీదని అర్థం. చాలా కంపెనీలు చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల సిరప్‌లు వేసి తేనె అని నమ్మిస్తున్నారు. ఇవి నీళ్లలో సులభంగా కరుగుతాయి. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి... పేపర్ టవల్ టెస్ట్ సులభమైన పద్ధతి. ఇది చేయడానికి పేపర్ టవల్ షీట్ తీసుకుని దానిపై తేనె వేయండి. తేనె స్వచ్ఛంగా ఉంటే.. పేపర్ టవల్ షీట్ దాన్ని త్వరగా పీల్చుకోలేదు. తేనె చుక్క స్టేబుల్‌గా ఉంటుంది. దాని సహజ స్నిగ్ధత, మందాన్ని ప్రదర్శిస్తుంది. ఒకవేళ పేపర్ టవల్ షీట్ తేనెను త్వరగా పీల్చుకుంటే అది కల్తీ అయ్యిందని అర్థం. దానిలి నీళ్లు, చక్కెర పాకం ఉండొచ్చు. తేనె కల్తీని గుర్తించడానికి.. హీట్ టెస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. కొంచెం తేనె తీసుకుని.. వేడి చేయండి. స్వచ్ఛమైన తేనె కారామెలైజ్ అవుతుంది, బంగారు రంగులోకి మారుతుంది, మంచి వాసన వస్తుంది. ఒకవేళ తేనె కల్తీదైతే.. తేనె కాలిపోతుంది, కాలిన వాసన వస్తుంది. తేనె రంగు ద్వారా.. దాని స్వచ్ఛతను గుర్తించ వచ్చు. స్వచ్ఛమైన తేనె సాధారణంగా బంగారం, కాషాయం రంగులో ఉంటుంది. తేనె వచ్చే మూలం బట్టి కూడా దాని రంగు కొద్దిగా మారవచ్చు. మీ తేనె చాలా స్పష్టంగా కనిపిస్తే, లేత రంగులో ఉంటే.. దానిలో నీరు, స్వీటెనర్లు యాడ్ చేశారని అర్థం. తేనె కాలక్రమేణా మందంగా మారుతుంది, స్ఫటికలుగా మారుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా సహజమైనది, ఇలా జరిగితే అది స్వచ్ఛమైనదని అర్థం. ఒకవేళ మీ తేనె ఎప్పటికీ స్ఫటికలుగా మారకుండా, ద్రవ స్థితి లోనే ఉంటే.. అది ఉత్పత్తి సమయంలో అధిక వేడి, ప్రాసెసింగ్‌కు గురైందని అర్థం. ఇవి స్ఫటికీకరణకు కారణమయ్యే సహజ ఎంజైమ్‌లు, కణాలను నాశనం చేయ గలవు. వెనిగర్‌ను ఉపయోగించి.. తేనె స్వచ్ఛతను గుర్తించవచ్చు. స్వచ్ఛమైన తేనెకు సహజంగా ఎసిడిక్ స్వభావం ఉంటుంది, వెనిగర్ మాదిరిగానే తక్కువ ఉంటుంది. కాబట్టి ఇది దానితో వెంటనే రియాక్ట్ అవ్వదు. కల్తీ తేనెలో నీరు, చక్కెర యాడ్ చేసి ఉండవచ్చు.

# డెస్క్ బాజ్ చేస్తున్నారా..?

ఆఫీసుల్లో కుర్చీ మీద కూర్చొని పనిచేయడాన్ని మనం సంతోషంగా భావిస్తాం. అయితే గంటల తరబడి కుర్చీకి అతుక్కుపోయి పనిచేయడం మన ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శారీరక శ్రమలేనివారికి, ఎక్కువసేపు కూర్చువడం, డెస్క్ జాబ్ చేసే వాళ్లకు, నిశ్చల జీవనశైలి పాటిస్తున్నవారికి మతిమరపు వచ్చే ముప్పు ఎక్కవగా ఉంటందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. అయినప్పటికీ జీన్స్, వయస్సు, జీవనశైలి ఎంపికలు, హెల్త్ కండీషన్ కూడా మతిమరపు వచ్చే అవకాశాన్ని ప్రభావితం చేయగలవని నిపుణులు చెబుతున్నారు. అయితే శారీరకంగా చురుగ్గా ఉండే వారితో పోలిస్తే నిశ్చల జీవనశైలి ఉన్న వ్యక్తులకు చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఒక అధ్యయనం గుర్తిం చింది. శారీరక శ్రమ స్థాయిలతో సంబంధం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చిత్తవై కల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనం చూపించింది.



ఈ జాగ్రత్తలు తీసుకోండి.. కూర్చునే చోట టేబుల్‌ను బాగా పైకి కాకుండా, కిందకు కాకుండా సరైన పద్ధతిలో అమర్చుకోవాలి. చేతులపై ఒత్తిడి పడకుండా అవి సేదతీరేలా టేబుల్‌పై ఉంచుకునేలా టేబుల్‌ను అమర్చుకో వాలి. కుర్చీని కూడా బాగా ఎత్తులో కాకుండా, బాగా కిందకు కాకుండా కాళ్లను నేలకు ఆనించేలా మాత్రమే కుర్చీ ఉండేలా చూసుకోవాలి. ఎక్కువసేపు కూర్చోకుండా గంట, గంటన్నరకు ఒకసారి లేచి అటూఇటూ నడవాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.




శారీరక శ్రమ లేకపోవడం.. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తక్కువవు తుంది, ఇది డిమెన్షియా ముప్పు పెంచుతుంది. రెగ్యులర్ వ్యాయామం మెదడుకు రక్త ప్రవాహాన్ని ప్రోత్సహిస్తుంది, అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. తరచూ వ్యాయామం చేస్తే.. అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.




# యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్

అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు ప్రెప్పీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.







# రాజాసాహెహబ్‌పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ ది రాజా సాబ్ చిత్రం పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జీటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీ దారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభి ప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. 'ది రాజా సాబ్'లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10-14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో 'ది రాజా సాబ్' నువచ్చే జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.

# రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# మీ ఆతిథ్యం అదుర్స్.. ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

# తండ్రీకొడుకుల పోటాపోటీ పాటల డ్యాన్స్‌లు

దుమ్మురేపుతున్న చిరు, చరణ్‌లు

ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట, ÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడు తున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా



విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం.







# ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల

ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు.

ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,